సాహితీస్రవంతి

కథానిక :

అపశ్రుతి ★

— శ్రీ సోదుం రామమోహన్

"ఇదిగోండి అప్రెంటిస్ లాయర్లూ, మీరు మరీ చెవి తెగన మేకలా అరవకండి. మీ అరుపుల మూలంగానే పని చేయలేక పోయానంటే అయ్యగారు మీమీదా పడి స్తారు. ఆఁ జాగ్రత్త!"

గుమాస్తా సన్యాసయ్య మాటలు ముగ్గురు పిల్ల వకీళ్ళ నోళ్లను కట్టిపడేసినై. అయిదు నిముషాల పాటు రూమంతా నిశ్శబ్దంతో నిండి పోయింది.

పెద్ద వకీలు గోపాలరావుగారి గడ్డగర రెడ్డి వెంకేంద్ర నిండు. మూరి నిలువునోంటీ, కాస్త ఆసు నెల్లవంటీ అప్రెంటిసులుగా పని చేస్తున్నారు. వీరు ముగ్గురూ మాంచి యువకులు. మంచి యువకులంటే పెళ్లి కాని యువకులన్న మాట. సాధారణంగా అందరి బ్రహ్మచారులకు మల్లే వీరుకూడా చెడ్డ మాటకారులు. అంటే లోల్లో కొట్టించే జోకర్లూ అన్నమాట. వీరె వ్వరూ ప్రభుత్వాన్ని గురించి, నిరుద్యోగాన్ని గురించీ, రాజకీయాలగురించీ తేలిగ్గా మాట్లాడు తారు. మళ్ళీ నినిమాలగురించీ, చెక్సు గురించీ అరవ హీరోలాగా అరుస్తుంటారు.

కొంచెంసేపు వీళ్ళ ఆటుంచి గుమాస్తా సన్యాసయ్యను కూడా కొంచెం పరామర్శ చేద్దాం. అసలు యీ సన్యాసయ్య మొదట మేలో సర్కారుద్యోగమేచేసేవాడు. సంసారాన్ని పోషించలేక అవకాశం దొరకంగానే తన్నితే, ధైర్యం జేసి తపీసుని ఓనాడు లంచంతిన్న పలితంగా ఉద్యోగంపూడ్చుకుని యిలా గోపాలరావు గారి దగ్గర కొలువుతీరాడు. ఇప్పటికీ కూడా ఆయనకా లంచబుద్ధిపోలేదు. నిగ్గాయగ్గా లేకుండా. ధైర్యంగా పిర్రదయతో డబ్బుకోసం యేమైనా చేసేరకం.

ఇంతలో గోపాలరావుగారు అంటే పిల్లం దరి బాస్ ఆఫీసుకు వచ్చారు. వచ్చీరావడం తోటే సీరియస్‌గా చదువుకునే అప్రెంటిసుల వైపు చూస్తూ "హల్లో యంగ్ ఫ్రెండ్స్! ఏమిటి తెగచదివేస్తున్నారు".

"నిన్నటి జూపీకేసు గురించేనా మన సీతా రామయ్యగారు డిఫెన్స్ బాగా బిల్డప్ చేశా రంటూరా? ఏమోబ్బా నాకేం నమ్మకంలేదు."

"ఇజమే సార్" కాస్త సపోర్టు చేశాడు.

"నీ తలకాయ నీ కెప్పుడూ కేసు గొడవలే మనసులో ముందుకొరకకా" మనసులో తిట్టుకు న్నాడు రెడ్డి.

"అవును సార్. అసలు ఆయన యెంత సేపూ పాయింట్లు ఫార్వర్డ్ చేయటం తప్ప ... తప్ప ..." మూర్తి గొణిగాడు.

"యెస్సెస్ యూ ఆర్ కరెక్టు మై బాయ్" గోపాలరావు నర్జపైచేశాడు. గుమాస్తా కేవలం విజ్ఞ దరహాస వదనంతో జాన్సు తెలాన్ అన్నాడు.

"కుమిఁతుండి. నేను లోపలికి రావచ్చా, సార్" వున్నట్టుండి వీరి సంభాషణలకు అంత రాయం కలిగిస్తూ ఇయ టి నుండి ఓ పిలుపు. గోపాలరావుగారు గుమాస్తా వైపు తిరిగాడు ఆ పచ్చింది యెవ రన్న ట్లు. పిల్ల వకీళ్ళు తలపు కేసి చూ డ సా గా డు. గుమాస్తా సన్యాసయ్య ఆ అగంతుకుని వృద్ధేశించి "రావయ్యా నరసింహులూ! లోపలికి రా. అయ్య గారున్నారు" అన్నాడు.

ఆహ్వానంతో నరసింహులు లోపలపడ్డాడు. మాసిన మాసికబుడ్డ చొక్కా. అడుమూరల ధోతీ, పరామర్శ నెరుగని తలా, గడ్డం, చేతిలో ఒక నల్లని. చిన్న సంచీ-నరసింహులు రూపం గోపాలరావునీ. ఆయనపిల్లర్నీ (అప్రెంటిస్లు) లోలెడు నిరుత్సాహ పరచాయి.

ఇలాంటి దరిద్రగొట్టు మొగాన్ని ప్రొద్దున్నే చూచినందుకు భయపడి, దిగులుపడి, వీదీనెట్ల ఐనా తొందరగా పంపెయ్యాలన్న వుద్దేశంతో "ఏమిటయ్యా ఏం కావాలినీకు" అన్నాడు గోపాలరావు. "ఆ బెంచీ మీద కూర్చో వయ్యా" రెడ్డే నప్పుడూ అన్నాడు. "కూచో కూచో" గోపాలరావు అడయ చూస్త మి చ్చా రు. నరసింహుడు కొంచెం చేవు షాక్ తిన్న వాడిలా తికమకపడి చెంచీమీద కూర్చుంటూ "నేను...నేనండీ..." అంటూ నసిగాడు. ఇంతలో గుమాస్తా నా ఉకాల్లో సూత్రధారిలా నరసింహుడు గోపాలరావుగార్కి జ్ఞప్తిగా పరిచయంచేశాడు.

"ఐసీ, నేమ నుదరచేశాయాను. నీకై తేజీత మింకా మర్చలేదన్నమాట. ఎన్ని ల్ల జీత మన్నావ్? అయిదు నెలల్ది కదూ, చెదవలు అంత కంపెనీ పెట్టుకొని నీ దుబ్బి అయిదు సూర్ల రూపాయలు యివ్వటానికి అంత కాటీ సమా? రెస్పెక్ట్ ఫీపుల్..." గోపాలరావు నరసింహులుకు జీతమెగేసిన కంపెనీవాళ్ళని లిద్దుపాగాడు. "పనిలోంచి పీకి ఇవ్వటికి మూడు నెల్లయింది. ఇంకా జీతమివ్వలేదు. సంసారం గడవక చస్తున్నాం సార్. మీద దయచేసి కొంచెం తొందరగా దిప్పుచిప్పుమంటూ గోజీ గారు నరసింహుడు.

"నిజం నిజం. దక్కాపురోరకటా, ఆ సన్యా సయ్యా యీయన విషయమేమిటో చూడు. చూడు నరసింహులూ! రెండు మూడు వారాల్లో నీకబ్బు చుట్టుపుంపే. దిగులుపడకు, ఆ యేమంటావో" అంటూ గోపాలరావు గారు పైలు తిరుపుని బయటకు పోయారు.

అయన బయటకు వెళ్ళాకే గుమాస్తా ఒంటరి కిన కోతిలా నీటువదలిలేని నరసింహుల్ని కమీపించి తలూపుతూ, చేతులు తిప్పుతూ ఫుహన్యాసం దంచసాగాడు.

"నరసింహులూ! ఎప్పుడిచ్చాలిన జబ్బులు అప్పుడిస్తే పనులు చూచా న వ్వ ం గా సక్రమంగా జరుగుతై. మీచేతిలోంచి డబ్బుపోయి జాల కలూ బా లేంపు ఎ-వ్ వంది చెప్పండి

"నన్నదానికి వచ్చేస్తాయాయం, అంటే కుచ్చెళ్ళు కట్టాల్సిన వయస్సు. కాని మా దరిద్రం నాన్నింతా గొనులే కట్టిస్తోంది. పెద్ద వాడు నిక్కచ్చులేక నూనూగుకే వగేశాడు. చిన్న వాడు పరిపోసు దోజులక్రింద మలేరియాతో మంచమెక్కాడు. వాణ్ణిచూస్తే నా కనుపు తుమ్ముపోతుంది గుమాస్తాగారూ! వయక్కు పోతుంది." నరసింహులు స్వరంలో కొద్దిగా తేర వలుక సాగింది. "అయ్యా! సంసారం గొడవ కట్టి పెట్టు. అసందర్భం పుంతేవేలే. ఇప్పుడు యిచ్చాల్సిన డబ్బేదో యివ్వు తర్వాత..."

"అందేకదా యిస్తాను లేవయ్యా. ఏం నరసింహులూ అ డబ్బేదో బయటపెట్టరాదూ! మొత్తానికి మనిషోజుల్లో అయిదువందలు వస్తోంది కదా!" సమస్యను త్వరగా పరిష్కరిస్తామని కాస్త కలుగజేసుకున్నాడు.

"ఇస్తారులే! ఇవ్వకేంలే"...నరసింహులు జేబులోపల చూస్తూ అన్నాడు మూర్తి.

గడ్డకళ్ళగుమాస్తా తనకుటిచెయ్యిని రయ్యిన నరసింహులు జేబులోకి జొనిపి అ యి దు రెండు రూపాయల నోట్లను బయటకులాగి సూపైన విద్యార్థిలా మహదానందంతో పకపకా నవ్వుతూ...

"నాకుతెల్సు నరసింహులు సంగతి. డబ్బు లేకుండా పకీళ్ళ దగ్గరికి వస్తా రా! ఇదిగో నాయనా నరసింహులూ ఇహపరిరోజులకి ఒకే మాటి కోర్టులో కలుపు. నీ డబ్బు నీకు ఇస్తాస్తా" అన్నాడు.

"ఓ యస్ తప్పకుండా ఇస్తాస్తాం. మీ కం సనీవాడ్ని నాలుగు తిట్టి, అమెస్, డబ్బుతో తిట్టాడి ఇప్పిస్తాం." కాస్త సీరియస్‌గా పోజు పెట్టి అన్నాడు.

"నిజమే మరి, కాకపోతే, పనిచేయించుకుని తనిష్టమొచ్చినట్లు పూర్తి చేసి, అయిదునెల్ల జీతం పట్టుకుని చేతనైతే రాబట్టుకోమంటాడా తర్వాతెలా" హుంకరించాడు మూర్తి.

"నువ్వేం భయపడకు. నీతబ్బు వచ్చింది లేవయ్యా. ఎందుకు అనవసరంగా కంగారు పడతావ్?" ఓదార్చపోయాడు రెడ్డి.

"ఏమిటయ్యా. ఆ సంచీ?" ప్రశ్నించాడు వెంటనేమీదనించి లేచినరసింహుల్ని గుమాస్తా.

"ఇదాండి. జ్ఞరంతోనడ్డ విల్లోకికి వస్తు, పమింపండి. ఇప్పుడు మీచేతిమీదన్నతబ్బులో దయచేసి ఒక్క అయిదు యివ్వండి. వాడికి మందులు తీసుకెళ్ళాలి. బాలా సీరియస్‌గా" నరసింహులు మగిలబడేంకా. గుమాస్తా ఎత్తుకున్నాడు. "పోవయ్యా మాచేత బద్ధ డబ్బులు-గోకుడు అంటుకున్న నున్నమూతిరిగి రాదు. అయినా నీ అత్యవసర పరిస్థితి చూస్తే ఎవరైనా ఓపడిరూపాయలు అప్పు యివ్వరటయ్యా పో...పో. తొందరగా వెళ్ళి అప్పు వేట సాగించు ఆ! అన్నట్టు నీదీ అసంచి...

నరసింహులు చేతిలోని సంచిని గబుక్కున పడిసి పట్టుకుని ద్రాక్షపళ్ళు - బత్తాయిపళ్ళు బయటికితీసి టేబుల్‌మీదపెట్టి సంచిలోవున్న ఎఖాళీ పీసాలను మళ్ళీ అందులోనే పుంచాడు "ఇదిగో నరసింహులు డోంట్‌తింక్ అదర్ కౌంటర్లో... ఆ అంక పోయిం... నీకి మనకు రోజులు కలుపు..."

ఆశ - నైరాశ్యం - దమ్మకం - డబ్బు - పళ్ళు అన్నీ చూచి కాబోలు నరసింహులు కనీసం ఓ మాటన్నట్టు పరికి-చేస్తితో చూడకుండా, నుదురు కొట్టుకున్నట్టుగా ఎగ్గ ఆతి మళ్ళ తిరుగుతున్నాడు. నిరాశగా - ఒకప్పుడు నరసింహులు అన్నట్టుగానే నిద్రపుమందాడు. నిద్రపుమందాడనేకంటే గుమాస్తా పడేస్తే అతనికి అందుకు వందలు ఎరచూపి డబ్బుపూ పళ్ళూ బలవంతాన లాక్కుని అతన్ని గడపకారంటేనే బాధుంటుందేమో.

వీధిరోడ్డు నరసింహులుకు మనసు మనసులో లేదు, గుండె కొట్టుకోవటంలేదు, కళ్ళు చూడ్డంలేదు. చెవులు వినటంలేదు. వంటేం ప్రపంచాలు స్థంభించి, యాంత్రికంగా రోడ్డు అతన్ని వెంబడి నడుస్తున్నాడు.

ఇప్పు డగ్గరయ్యేకొద్దీ లీలజెని భార్య పిలిన పెళ్ళికాని, పెళ్ళికావాలని ఆరాటపడే పెద్ద కూతురు, నిక్కచ్చులేక స్కూలుకు పోని చెల్లెళ్ళూ. మందులేక, అన్నంలేక సంవంమిద వ్యుత్పుతో పోరాడే చిన్న కొడుకు, చిన్నకొడుకు కలవరింతలు. మూలుగు బాధ - భయం - దరిద్రం-అవమానం అన్నీ ఒక్కటిపెట్టిన నరసింహులు పై దాడిచేసి కిలాద్యతునిగా చేసినై.

నరసింహులు ఇల్లు సమీపించాడు. బయట వర్షరూ లేవు. గబగబా సంచిలోవున్న రెండు ఖాళీసీసాలను బయటికి తీసి కొట్టాయిద్దరుగు పోయి వాటినిండా నీళ్ళునింపి మళ్ళీ ఆ సీసాలను సంచీలోనే పేసుకున్నాడు.

ఆ సాయంత్రం నరసింహులు మృత్యువుతో పోరాడే తన కొడుక్కి, ఆ మునిసిపాలిటీ నీళ్లే (తన కన్నీళ్ళతో మిశ్రమంచేసి) జాపాడు. గుడ్డల్లేని భార్య, పెళ్ళికాని కూతురు-బడికోసోని కుర్రాడు- ఇంటిల్లిపాదీ అంతా అది నిజంగా మందే అనుకొని తమ చేమిని ఓ అయిదు నిముషాలపాటు మరచి నరసింహులు ప్రమోదకర్వాన్నికి సంతసంచారు.

ఆ మో హ న మూ ర్తి ని గాంచి మధుర గీతాన్ని చెవులారవిని తన్మయత నొందిన యట్లు చిత్రీకృతమైనది. దానికి సంబంధించిన వర్ణవిరచన, రేఖాసౌష్ఠవము, భావసంపూర్ణత ఉత్తమ చిత్రమునకు తగిన అన్నిహంగులుగల ఈ కళాఖండమును సృష్టించిన ఈ కళాకారుడు ధన్యుడు.

కళాపిపాసులు ఆసందించదగిన మరికొన్ని అల్పమైన జానపద శైలిగల చిత్రములు "లోనాలు," "బ్రతుకమ్మ," "వీరిభగవతము" మొదలగు చిత్రములుగూడ యున్నవి. తెలంగాణమున నవరాత్రులలో గౌరీపూజలు పూలపండుగగా "బ్రతుకమ్మ" పండుగగా అతిఆనందభరముగా జరుగును. అన్ని లో అలు అతివలు అతి మనోహరంగా రంగు రంగులగల పూలతో బ్రతుకమ్మలను పేర్చి ఒకచో చేర్చి పాటలు పాడుతు లయబద్ధమైన కరతాళధ్వనులు చేయుచు చుట్టు తిరుగు చుందురు. సంధ్యాసమయమునకో బ్రతుకమ్మలను చేరువలో నున్న తటాకములలో కాని నదీ నదాదులయందు చేరుస్తారు. ఇది ఎక్కువగా జానపదాలలో యింపుగా జరుగును. రాజయ్యగారు ఈ "బ్రతుకమ్మ" యను చిత్రమును పండుగను పదములను అతి రమ్యమైన రంగులతో స్వీయశైలిలో చిత్రించినారు, ఇది యొక ఉత్తమకళా సృష్టియనవచ్చును.

పల్లె ప్రజలు పోచమ్మ, ఎల్లమ్మ పూజలు, ఉత్సవములు జరుపుదురు. అట్టి సందర్భాలలో "బోనాలు" చేయుదురు. క్రొత్తకుండలలో, అమ్మవారికి వంటకములువండి వాటిని అలంకరించి మేళతాళాల యుక్తముగా ఊరేగింపుతో వెళ్ళి అమ్మవారికి అర్పింతురు. ఈ దృశ్యము చూడతగ్గది. దానిని ఆధారంగా తీసికొని "బోనాలు" మరియు "ఎల్లమ్మతోగి"యను చిత్ర ద్వయములు - రూపొందించబడినవి. ఇవి జానపదుల ఆచార వ్యవహారములకు దర్పణ నిదర్శనములు.

పూపు పుట్టగనే పరిపరింతు నన్నట్లు రాజయ్య గారికి పుట్టుకతోనే కళ అబ్బినది. కళ, వారి గృహసామ్రాజ్యాన నున్న మంచి భిత్తి చిత్రము గల మార్వాడీ భవనమును తలకిస్తగానే మరింత ప్రేరణ పొందినది. బాల్యంలో చదువుకున్న రోజులలో క్లాసులలో గూడ తను చూచిన చిత్రములు ప్రతిచిత్రములను గీయుట అట్టి సందర్భాలలో కళాబోధ నోధ్యాయుల కంటబడుటము, వారు డ్రాయింగు పరీక్షకు పంపోర్చెట్టడము, వారి ప్రోత్సాహమునకో రాజయ్యగారు చిత్రకళా పాఠశాలలో చేరడము జరిగింది. వారు పుట్టినది కడు పేద కుటుంబముఅవడంచేత కనీస ఆర్థిక సహాయమునకుగూడనోచుకోక తనకుంటెబడుకరంగులకు మరియు ఇతరోపకరణములకు తన తీరిక సమయములో ఎక్కడనో, ప్రైవేటుగా బొమ్మలనువేసి డబ్బుసంపాదించుకోర వప్పనదికాదు, చిత్రకళా పాఠశాలలో త్వరలోనే గురువుల మన్ననల నందుకొని రాజయ్యగారు ఉపకార వేతనము పొందగలిగినారు. గురువుల యూహమన్నయును వారు అజంతాగుహల సందర్శనము, అరట కొన్ని రోజులుండి ఆ శైలి నాకళింపు చేసుకొనుటకు అవకాశము చిక్కినది. అప్పటినుండి వారి చిత్రములలో అజంతా ప్రభావము మెయిగా పడినది. తరువాత వారు కళా పట్టభద్రులైనారు.

కుటుంబ భారాన్ని వహింపవలసి యుండుట వలన వారు కళాబోధనోపాధ్యాయులుగా చేర వలసివచ్చినది. ప్రస్తుతము స్వగ్రామమైన సిద్దిపేట హయ్యర్ సెకండరీ పాఠశాలలో తన ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ తన కళా పరిశ్రమను కొనసాగించుచు ఎంతోమంది విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి కళాకారులనునిలిపినారు. నేను చెప్పుకోదగినవారి అంతే చాలులో శ్రీ మై. బాలయ్య, శ్రీ కడార్ల రేచయ్య, శ్రీ ఎమ్. లక్ష్మీకర్, శ్రీ జి. లక్ష్మీనారాయణ; శ్రీ కె.గోపాలకర్ మొదలగు యువ చిత్రకారులచిత్రములుఅనేకపత్రికలలోచూస్తూనే యున్నాము. వారు సిద్దిపేటలో నారు లలిత కళాసమితిని స్థాపించి కళాసేవ చేస్తున్నారు. వారి కళాసేవనిరతి కొనియాడ దగినది.

శ్రీ రాజయ్యగారు రాష్ట్ర లలితకళా ఎకాడమి సభ్యులు, ఢిల్లీ ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ సభ్యులు, హోకోసల కళా పరిషత్తు గౌరవ సభ్యులు, హైద్రాబాద్ ఆర్ట్ సొసైటీ కార్యవర్గసభ్యులు సిద్దిపేట లలితకళా సమితి అధ్యక్షులు.

సభలు-సమావేశాలు

ఆగోనియాడో ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్ మీయవాత శ్రీ సెంబర్వేశ్వర అయ్యర్ వేద కళాశాలలో యీ నెల 18-4-64 ఆదివారం ఉదయం 9 గంటలకు ధన్వంతరి. మూర్తి నారాయణ్ (ఆయుర్వేదరత్న అధ్యక్షులు) అధ్యక్షతను, ఆయుర్వేద పరిశోధన సమావేశము.

"నాగపంచమి"

— శ్రీ కె. రాజయ్య

సుప్రసిద్ధ జానపద చిత్రకారుడు శ్రీ కె. రాజయ్య

నాగరికత సంస్కృతులకు ఆధార భూతములు లలిత కళలు. లలిత కళోపాసకులు కళాప్రవీణులు. కొందరు ఉబుసుపోటుకై కళలనభ్యసించి కృషిచేస్తుంటారు. మరికొందరు కళలను స్వాధీనం చేసుకొనుటకు సర్వప్రయత్నములుచేసి సఫలులౌతారు. కళాదేవత కళాకారులందరినీ పరించదు. కొందరికైన ఓరకంటిచూపు చూస్తుంది. ఇంకొందరికైన మందహాసం చిలికిస్తుంది. ఏకొందరికైననో సంపూర్ణమైన ప్రేమభావనములను వెదజల్లుతుంది. ఈ చివరివారు సంపూర్ణకళాకారులై కళాప్రపంచమందు సుదృఢించి ప్రజలలో కళాతృష్ణనను చల్లారకుండా ఉచితమైన కళాఖండములు సృష్టించి కళారసికులను తన్మయులను చేస్తారు. ప్రపంచమంతటను ప్రసిద్ధ కళాప్రజ్ఞులు వెలసి వారి ప్రావీణ్యాలతో కళాదేవతేని తరించారు. సమకాలీన కళాకారులు కొందరు తమ విద్యుక్త ధర్మములను నెరవేర్చుచున్నారు. అట్టి కోవనుతెలిసినవారు శ్రీ కె. రాజయ్యగారు.

ఎందరో సుప్రసిద్ధకళావిమర్శకులు,ఇతిహాసకుప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయపత్రికా రాజములలో వారి కళా రచనా కౌశలమును వారి యున్నారు. ప్రసిద్ధ కళాకారులు కళా విమర్శకులైన శ్రీ చేలాపతి రాధాకృష్ణగారు, "ప్రస్తుత ఆంధ్ర చిత్రకళకు పట్టుకొమ్మగా ఉంది. నిరాడంబర, నిష్కామ సేవ చేస్తున్నవారు శ్రీ రాజయ్యగారని వారి ప్రశంసించినారు. ఇది అక్షరాల నిజమని వారి రెండు దశాబ్దముల నిరంతరమైన కళా పరిశ్రమలో వెలువడిన ఉత్తమ కళాఖండములు చాటుచున్నవి.

రాజయ్యగారి చిత్రరాజాలు దేశ, విదేశ ప్రదర్శనాలలో ప్రదర్శింపబడి ఉత్తమ బహుమతులను పొందడమేగాక కళాభిమానులు, మరియు కళావిమర్శకుల మన్ననల నందుకొన్నవి. ఢిల్లీలోయున్న నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్, బొంబాయి భవనము, హైద్రాబాదులోని సాలార్‌జంగ్ మ్యూజియం, ప్రభుత్వపు శ్రీ చిత్రాలయాని ప్రదర్శనశాలలయందును, మాస్కో సాంస్కృతిక సంఘాలయ ప్రదర్శనాలయందును, వీరి కళాఖండములు అలంకరింపబడినవి. మన దేశపు కళాభిమానులు ఇంగ్లాండు మహారాజులు మొదలగాని పలువురు ప్రముఖులు ఆదరించి ఇంకను కళాసేవకు శ్రీ విశ్వేశ్వరులు వారి వారి చిత్రపటములు వారి సేకరించబడినవి.

పై చదువరులారా కళాఖండములు వస్తువు, సమష్టి పరిశీలనంగూర్చి తన వ్యాసములో శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు గారు "ఉత్తమ కళను దేశ, జాతి పదులు లేదు వారికి ఇవి నిదర్శనం" అన్నారు గారు: ఇట్టి ఉత్తమ కళాసృష్టి చేసిన రాజయ్యగారి కళా ప్రతిభ సర్వతోముఖమైనదని చేరే చెప్పనవసరము లేదు. అందరు వారి కల్పనలో రమణీయత, లేఖనశక్తి, అద్వితీయ భావనాశక్తి భావవ్యక్తీకరణశక్తి, లాలిత్య సౌందర్యములు, రంగులు, రేఖలు, రూపాలుగల చిత్రరాజములే నిదర్శనములు.

వారు ఇరవదు సంవత్సరాలు అప్రతిహత కీర్తితో కళాసాధనచేసి జానపదుల నిర్మశీచనము, పండుగలు, పబ్బములు, పెళ్ళిళ్ళు పుట్టుముల నెన్నుకొని ఎన్నియో అమూల్యమైన కళాఖండములను స్వీయ జానపద పక్కీలో, రమ్యమైన రంగులలో, అందమైన ఆకారము లతో, రేఖాసౌష్ఠవ సంపదలతోను సంఖ్యాకొలది కళాఖండములు సృష్టించి కళామతల్లికి నూతన శోభను జేకూర్చినారు.

రాజయ్యగారి కళారాజపానికి తగిన రచనలు పురాణ, చారిత్రక, ఆధునిక, సాంఘిక పట్టణములకు జెందియున్నవి. మహాభారతము నుండి "అంపశయ్య" "అజాతవాసానంతరము" రామాయణము నుండి "ఉదయతత్వ శ్రీ" "రామ పరాజయము" "రామదూత" "హనుమేడి" శ్రీకృష్ణునికి "సంబంధిందు" "ఏ క్కా రి ని ద్ద రు". "కాళీయమర్దన" "మా హా న మునకు". "దసరాలేళ" "జో లా ల". "స్త్రీ మా వ జో ర ము." "శ్రీరసంజే శము" మరియు "పదుపత్రలాయి", "అన్న దాత", "దుర్గ", "అర్జునారీశ్వర", "కపిలి", "శివలింగము" అ వి గా గల చిత్రరాజములు సంపూర్ణ ప్రావీణ్యతతో, అద్వితీయమైన ఆంధ్ర జానపద శైలిలో రూపొందినవి.

జానపద కళకు తాలిమ వీరోచితమైనదని తన ఆనుమానుల్ని గూర్చి ఇలా చెబుతారు: "నవనాగరిక కాశీబొమ్మలు, కొయ్య బొమ్మలు, పిల్లల ఆటవస్తువులను చూచి తమ నిండినవి. అవి నన్ను చాలా ఆకర్షించినా అలా పనులను రేకెత్తించినవి. నిర్మలమైన పల్లె నివాసాలను, సాంప్రదాయాలను నా చిత్ర రచనలలో చేర్చాలని దృఢ సంకల్పం చేసుకున్నాను. అందుకు నేను జానపదాల జీవితచరిత్రను ఆకళింపు చేసుకొని నేటివరకు చిత్రాలను చిత్రించినాను. నాకు జానపద కళయందు అమితమైన ప్రేమభావనమున్నది. పిలయనగా చిత్రకళయందు ఆదుకొనుట ఉన్మాదనికిమూలప్రాయమైన సూత్రాన్నియందు అక్షయమైన జానపదకళ నశించనుయుండు పిందుకోబడ్డాయి. జానపదకళ నశించనుయున్న కళాఖండాలను చిత్రపటాలను చిత్రపటాలుగా ప్రకటించి చిత్రకళను చూచుటయేగాక మరిపాడుచుస్థలలో వి న న వచ్చు పనిచిత్రాలను గానుకల గొంపుకొనేటి పనిచేసి తత్ఫలితమైన కళాఖండములను తీర్చుకొనుట తమకరించే ఉత్తమ సాధనము."

ఇట్టి ఉత్తమ కళాస్రష్ట రూపొందించిన కళా కృతుల కొన్నింటిని గూర్చి ముందట పొందుపరచుట అవశ్యముగదా! అయితే మొట్టమొదట "అన్నదాత" యను చిత్రమును తీసుకొందాము. ఇందు గోపాల, హలధరు లిరువురు జెముదులు గల బంజరు భూమధ్యంలో, రెండు కోడెలను అప్పాయతతో నిమురుచు ఏదో సత్కార్యమునకు సహాయత్త పడుచున్నటుల అతి రమణీయముగా చిత్రితమైనది. ఇది వర్ణ సంవిధానమునకు, రేఖాలాలిత్యమునకు, భావ గర్భితమునకును కళాకారుని రచనాకౌశల్యము



నరు మచ్చటనుక. ఇది 1956 లో ఢిల్లీ ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ప్రదర్శనలో ఉత్తమ చిత్రముగా నెన్నుకొనబడి బహుమతి నొందినది.

వీరి "కృష్ణగోపిక" మరొక ఉత్తమ కళాఖండము. ఇది ప్రదర్శితమైన ప్రతి ప్రదర్శనములో ఉత్తమ బహుమానములను, పొట్టాలు ప్రదర్శనములో సంస్థపతకము నొందినది. ఈ చిత్రమును ఆంధ్రప్రదేశపు పత్రికలలో మహా హేవీ సచిత్ర వార పత్రికయగు "దివ్య యుగ్" మరియు "భారతి" యను హిందీ మాసపత్రికా సచిత్రములు చిత్రముగా ప్రకటింపబడినవి. ఇందు చిత్రకారుడు కనుల కింపగు రంగులనే అతి ప్రాచీనమైన ద్వాపర యుగమునాటి సంస్కృతి చిరస్థాయికి చిత్రించిన ఉత్తమ కళాఖండము. ఇందు ప్రేమ యొక్క వైభవము గమనార్హము.

దమ్మర్ పోతన యనుతయును. "లలిత స్కంధమా"... "కాటుక కంటిసీను..." యను పద్యములను యిరువు వృత్తముగా తీసుకొని చిత్రించిన "పోతన పద్మపత్రి"-"పద చిత్రము" మరొకటి. కవి కృష్ణదేవరాయ కృతిలందున శ్రీమదాంధ్ర భాగవతారాధనను ఈ చిత్ర మి రూపొందింపబడినది. కళా ప్రియులు ఈ చిత్రమును చూచినచో తీర వలయును.

మరియొక అద్భుత కళా కృతి "మాహాసమాధి" గోపాలుడు యమునా తటమున ఆడుచుండగా నాగుడు యమునా నదిలో నుండి పరాక్రమించి గోపాలుడు నదిలో దూకి నాగుని పరాజయమొనర్చి తన పిల్లనాడుతూ చిత్రమును గానుకల గొంపుకొనేటి

మా తెలుగు తాత!

— శ్రీ కౌముది

పగలె చుక్కలుమింట
పొడిపించుతాపంట
గద్దెక్కిన నాయ
కులు నాగులై లేచి
కోటిపన్నులతోటి
కాటందుకొనగజాలి
కన్నువిప్పాడయ్య
మా తెలుగు తాత!

కదలివస్తున్నాడహో
అన్నదాత!
అదుపెరుగని ధరలు
పన్నులు, శిస్తులు
అమ్మబోతే అడివి
కొనబోతే కొండవిగా
అధ్వాన్నమై జీవి
తము మోడువారగా కు॥

ఇన్నాళ్ళు గొంతు
కన్నీళ్ళతో తడువుకొని
కిమ్మనక పడియున్న
ఇల్లాలుమేలుకొని!
తెలంగాణ, చలనాడు
పెలనాడులోకూడ
మూల మూలలలోన
వాడ వాడలలోన
గనిలోనివారు, పొ
లములో కూలినవారు
అంతరాలను మరచి
జైకొట్టి కదలంగా
తన కండగా నిలిచి
నిశ్చయగీతి పాడగా సు॥

భాగ్యవంతుల ఇండ్లు
బంగారుతో నిండి
బీదోళ్ళ కందరికి
గోధారూపించి
పదవిమాటేగాని
ప్రజమాట వినరాని
అధికార అధిపులకు
కళ్ళు తెరిపించుటకు

నిముము కట్టాడయ్య
మా తెలుగుతాత!
కడిదుపన్నున్నాడహో
అన్నదాత!

(అనుంతిలమైన దీక్షతో సత్యాగ్రహోద్యమంలో పాల్గొనుచున్న వృద్ధ మహాకవి నుద్దేశించి)

శ్రీ కె. వై. గిరి

మా తెలుగు తాత!

— శ్రీ కౌముది

పగలె చుక్కలుమింట
పొడిపించుతాపంట
గద్దెక్కిన నాయ
కులు నాగులై లేచి
కోటిపన్నులతోటి
కాటందుకొనగజాలి
కన్నువిప్పాడయ్య
మా తెలుగు తాత!

కదలివస్తున్నాడహో
అన్నదాత!
అదుపెరుగని ధరలు
పన్నులు, శిస్తులు
అమ్మబోతే అడివి
కొనబోతే కొండవిగా
అధ్వాన్నమై జీవి
తము మోడువారగా కు॥

ఇన్నాళ్ళు గొంతు
కన్నీళ్ళతో తడువుకొని
కిమ్మనక పడియున్న
ఇల్లాలుమేలుకొని!
తెలంగాణ, చలనాడు
పెలనాడులోకూడ
మూల మూలలలోన
వాడ వాడలలోన
గనిలోనివారు, పొ
లములో కూలినవారు
అంతరాలను మరచి
జైకొట్టి కదలంగా
తన కండగా నిలిచి
నిశ్చయగీతి పాడగా సు॥

భాగ్యవంతుల ఇండ్లు
బంగారుతో నిండి
బీదోళ్ళ కందరికి
గోధారూపించి
పదవిమాటేగాని
ప్రజమాట వినరాని
అధికార అధిపులకు
కళ్ళు తెరిపించుటకు

నిముము కట్టాడయ్య
మా తెలుగుతాత!
కడిదుపన్నున్నాడహో
అన్నదాత!

(అనుంతిలమైన దీక్షతో సత్యాగ్రహోద్యమంలో పాల్గొనుచున్న వృద్ధ మహాకవి నుద్దేశించి)

— శ్రీ కె. రాజయ్య.

(ఈ చిత్రాన్ని ఢిల్లీలో నేషనల్‌గ్యాలరీలో ప్రభుత్వం అలంకరించింది.)

కమ్యూనిస్టుపార్టీ వైఖరి

(3 వ పేజీ తరువాయి)

గందరగోళ పదతారని భావించేవారు వాస్తవానికి ప్రజాసేవంతో సంబంధం లేనివారు.

ప్రజల బాధలకు కారణం కాంగ్రెస్ విధానాలనీ కాంగ్రెస్ ప్రభుత్వ గుత్తాధికారాన్ని ద్రవ్యధనం కొట్టాలనీ. భారతదేశం అతి వాదం వైపు ప్రయాణిస్తోందనీ. నమ్మాలనీ అనుకొనేవారికి మాత్రమే వారు పరిమితమై ఉంటున్నారు. అయితే వీరు కాంగ్రెస్‌లోని ఇంకా విస్తృత భాగాలను - కాంగ్రెస్ విధానాలపట్ల ఆందోళన చెందుతూ అసంతృప్తి చెందియుండి కూడా కాంగ్రెస్‌కు విరోధులైయున్న కాంగ్రెసులోని విస్తృత విభాగాలను వారు గమనించనయినా లేదు; వారిని కలుసుకోవడమూ లేదు.

తమ పోరాటాల ద్వారా ప్రజాసేవం సాధించిన విజయాలకు మాత్రమే గాక, మున్ముందు ఐక్య పోరాటం ద్వారా సాధించగల విజయాలకు కూడా ప్రమాదకారిణైన, కాంగ్రెస్ వెబాపలి విప్లవ ప్రతీఘాత పార్టీలను పోరాటాలు చలయెత్తడాన్ని గూడా వారు గమనించడమూలేదు: అర్థంచేసుకోవడమూలేదు. ఇందులో కొందరు, విప్లవ ప్రతీఘాతశక్తులతోను, పార్టీలతోకూడా ఐక్యత కావాలని కోరుతున్నారు.

భారత దేశంలో జాతీయ ప్రజాతంత్ర సంఘటనను నిర్మించే క్లిష్టమైన అత్యావసర కర్తవ్యాన్ని నిర్వహించడానికి వారు ఇష్టపడటంలేదని చెప్పితే చాలు వారి వాదనకు న్యాయం చేసిన వారమౌతాం. ఈ కర్తవ్యాన్ని దాటవేసి, యుద్ధరంగంలో ఒంటరిగా పోరాడేయోధులు కావాలని లేదా, తమను చెప్పుపోటు పొడవడం (ద్రోహం చేయడం)కన్నా మరేదీ కోరని ముఠాతో చేతులుకలపాలనీ వారు కోరుతున్నారు.

"కాంగ్రెస్‌లోపల ప్రజాతంత్రవాదులతోను, క